**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 05.10.2023** **సమయం 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాజీవ్ కుమార్ నేతృత్వంలోని కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ తో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంపై చర్చలు జరిపింది.
2. త్వరలో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 3కోట్ల 17 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.
3. రాష్ట్రంలో రాజకీయపార్టీలకు అతీతంగా డబుల్ బెడ్రూం ఇళ్ళను పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.
4. రంగారెడ్డి జిల్లా రావిర్యాల వద్ద అత్యాధునిక విజయా మెగా డయిరీని మంత్రి తారక రామారావు ఈ మధ్యాహ్నం ప్రారంభిస్తారు.

---------------

**ఎన్నికల కమీషన్**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించడానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం నేడు మూడవ, చివరి రోజున కూడా పలు సమావేశాలు జరుపుతోంది. ప్రధాన కమీషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం ఈరోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారీ, డి.జీ.పీ అంజనీ కుమార్ తో ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంపై చర్చలు జరుపుతోంది. అంతకుముందు ఎన్నికల ప్రచార కర్తలతో కూడా ప్రధాన ఎన్నికల కమీషనర్ సమావేశం అయ్యారు. దివ్యాంగ ఓటర్లతో ముచ్చటించారు. ఈ మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసింది.(ఎం.ఎస్.ఎల్)

--------------

**ఓటర్లు**

రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితా ప్రకారం మూడు కోట్ల17 లక్షల మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటరు తుది జాబితాను ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ నిన్న విడుదల చేశారు. మొత్తం ఓటర్లలో పురుషులు కోటీ 58 లక్షల 71 వేల 493 మంది ఉండగా, 1,58,43,339 మహిళా ఓటర్లు కోటీ 58 లక్షల 43 వేల 339 మంది ఉన్నారు.18, 19 ఏండ్ల వయసున్న ఓటర్లు ఎనిమిది లక్షల 11 వేల మంది, థర్డ్ జెండర్లు రెండు వేల 557 మంది, 80 ఏండ్లకు పైబడినవారు 43 వేల 943 మంది ఉన్నారు.దివ్యాంగ ఓటర్లు ఐదు లక్షల మందికి పైగా ఉన్నారు. మరణించిన ఆరు లక్షల మందికి పైగా ఓట్లను తొలగించారు. ఈ ఏడాది జనవరిలో ప్రచురించిన ఓటరు జాబితాలో కంటే అదనంగా 5.8 శాతం ఓటర్లు పెరిగారని వికాస్ రాజ్ తెలిపారు. (DESK)

--------------

**బీజేపీ**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం హైదరాబాద్ లో జరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నిక వ్యూహంపై ప్రధానంగా చర్చిస్తున్నారు. పార్టీ జాతీఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ,

ఓ.బీ.సీ మోర్చా అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.ఎల్.సంతోష్, రాష్ట్ర ఇన్ ఛార్జీ తరుణ్ ఛుగ్, ఎన్నికల కమిటీ కో-ఇన్ ఛార్జీ సునీల్ బన్సల్, రాష్ట్ర ఎన్నికల ఇన్ ఛార్జ్ ప్రకాశ్ జవదేకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. (ఎం.ఎస్.ఎల్)

--------------

**బీజేపీ కమిటీ**

తెలంగాణ ఎన్నికలకు బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీని ప్రకటించింది. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ గా రాజగోపాల్ రెడ్డి, మానిఫెస్టో కమిటీ ఛైర్మన్ గా వివేక్, కన్వీనర్ గా మహేష్ రెడ్డి నియమితులయ్యారు. పబ్లిక్ మీటింగ్స్ కమిటీ ఛైర్మన్ గా బండి సంజయ్ ని నియమించారు. సోషల్ మీడియా కమిటీ ఛైర్మన్ గా ధర్మపురి అరవింద్, ఆందోళనల కమిటీ ఛైరపర్సన్ గా విజయశాంతి, ఛార్జిషీట్ కమిటీ ఛైర్మన్ గా మురళీధర్ రావు నియమితులయ్యారు. (డెస్క్)

--------------

**తలసాని**

రాష్ట్రంలో రాజకీయపార్టీలకు అతీతంగా డబుల్ బెడ్రూం ఇళ్ళను పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. మెడ్చల్ నియోజకవర్గం కొర్రెముల గ్రామంలో 720 మంది లబ్ధిదారులకు మంత్రి డబుల్ బెడ్రూం ఇళ్ళను పంపిణీ చేశారు. పేదల సొంత ఇంటి కలను బీఆర్.ఎస్ ప్రభుత్వం నేరవేర్చిందని, 10వేల కోట్ల రూపాయలతో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ళను ప్రభుత్వం నిర్మించిదని మంత్రి చెప్పారు. (ఎం.ఎస్.ఎల్)

--------------

**పసుపు బోర్డ్ - కరీం నగర్**

రాష్ట్రం లో పసుపు బోర్డ్ ఏర్పాటు కు కేంద్ర కాబినెట్ ఆమోదం తెలపండం తో కరీంనగర్ జిల్లా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా పసుపు రైతులు చేస్తున్న డిమాండ్

నెరవేరినట్లు అయిందని కరీంనగర్ జిల్లా కు చెందిన రైతు నాయకుడు, కిసాన్ జాగరణ్ అధ్యక్షులు  పి. సుగుణాకర రావు ఆకాశవాణి ప్రతినిధి కి  తెలిపారు. (PTC)

**....BYTE.....**

--------------

**పసుపు – రాజన్న సిరిసిల్లా**

తెలంగాణకు పసుపు బోర్డును ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ... రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం యువజనసంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పసుపుతో అభిషేకం చేశారు. యువజన సంఘాల మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆకాశవాణితో మాట్లాడుతూ....నిజామాబాద్ రైతుల నాలుగు దశాబ్దాల ఆకాంక్షలను ప్రధానమంత్రి నేరవర్చేరని అన్నారు.

**....BYTE.....**

(పీటీసీ-రాజన్న సిరిసిల్లా)

--------------

**డెయిరీ**

రంగారెడ్డి జిల్లా రావిర్యాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన విజయా మెగా డెయిరీని మంత్రి తారకరామారావు ఈ మధ్యాహ్నం ప్రారంభిస్తారు. దాదాపు 40 ఎకరాల విస్తీర్ణంతో 250 కోట్ల రూపాయలతో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో ఈ డెయిరీని ఏర్పాటు చేశారు. దేశంలోనే అత్యాధునిక, పూర్తిస్థాయి ఆటోమిషన్ టెక్నాలజీతో నిర్మించిన ఈ డెయిరీ రోజుకు 5 లక్షల నుంచి 8 లక్షల లీటర్ల పాలను ప్రాసెసింగ్ చేస్తుంది. ఈ డెయిరీ నిర్వహణకు పూర్తిగా సోలార్ విద్యుత్తును ఉపయోగిస్తారు. ఈ మెగా డెయిరీ ఏర్పాటుతో రాష్ట్రంలో సుమారు లక్ష మంది పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారు.    (డెస్క్)

--------------

**జగిత్యాల - షెడ్యుల్**

చిన్న మధ్యతరగతి చేతివృత్తి కళాకారుల అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన చాలా ఉపయోగకరమైనదని, దీని ద్వారా 18 రకాల చేతివృత్తుల వారికి మెరుగైన జీవనోపాదులు లభిస్తాయని జగిత్యాల జిల్లా కు చెందిన స్వర్ణకారుడు లక్ష్మీ నరహరి ఆకాశవాణి కి తెలిపారు. (PTC)

**.....BYTE.....**

--------------

**హరీష్ రావు**

రుతుప్రేమ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్ధిపేటలో రుతుప్రేమ యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. సిద్ధిపేట నియోజక వర్గంలో 53వేల మంది మహిళలకు రుతు ప్రేమ కప్పులను అందజేసినట్లు ఆయన చెప్పారు. మానవ మనుగడకు మూలం రుతుచక్రమని, రుతుచక్రం లేకుంటే జీవన చక్రం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్ధిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించారు.        (పీటీసీ – సిద్ధిపేట)

--------------

**కేటీఆర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొల్లూరులో కొత్తగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని, డబుల్ బెడ్రూం ఇళ్ళను మంత్రి తారకరామారావు ప్రారంభించారు. షాద్ నగర్ లో 17వందల డబుల్ బెడ్రూం ఇళ్ళను ప్రారంభించి, లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. (పీటీసీ)

--------------

**చంద్రబాబు**

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జ్యూడిషియల్ రిమాండ్ ఈరోజుతో ముగుస్తుంది. అయితే చంద్రబాబు జ్యూడిషియల్ రిమాండ్ మరో 15 రోజులు పెంచాలని సీఐడీ మెమోదాఖలు చేసింది. ఇలా ఉండగా ఈ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటీషన్ పై విజయవాడ ఏసీపీ కోర్టులో విచారణ జరుగుతోంది. (డెస్క్)

--------------